# తొలి అక్షరం

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 60 పేజీలు - 6 గురువారం 23 జనవరి 2025


## లోన్‌యాప్ వేధింపులకు యువకుడు బలి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి22:** లోన్ యాప్ వేధింపులతో యువకుడి ఆత్మహత్య చేసుకున్న సంఘటనా బాల నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వినాయక నగర్లో నివాసముండే లక్ష్మారెడ్డి కుమారుడు తరుణ్ రెడ్డి (21) బిటెక్ పూర్తి చేసి ఉద్యోగం లేక లోన్ యాప్ లలో డబ్బులు తీసుకు న్నాడు. సమయానికి డబ్బులు కట్టలేదు. దీంతో యాప్ నుంచి వేధింపులు ఎక్కువైనాయి. వేధింపులు తాళలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.




## రవాణా రంగంలో పెట్టుబడులకు అవకాశం

- ప్రపంచస్థాయి ప్రమాణాలతో హైదరాబాద్ అభివృద్ధి
- ఫ్యూచర్ సిటీలో అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థ
- జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు
- తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టు
- దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పెట్టుబడులను ఆహ్వానించిన రేవంత్

**తొలి అక్షరం/దావోస్,జనవరి22:** రవాణా రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. రాష్ట్ర ప్రజలు తక్కువ ఖర్చుతో.. వేగంగా ప్రయాణిం చాలనేది ప్రభుత్వ ఆకాంక్ష అని వివరించిన సీఎం.. అవసరమైన మౌలిక


వివరాలు 2లో




## తెలుగు రాష్ట్రాలకు పలువురు న్యాయమూర్తులు

### తెలంగాణకు నలుగురు..ఎపికి ఇద్దరు కేటాయింపు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 22:** తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను బుధవారం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులోభాగంగా తెలంగాణ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు జస్టిస్ రేణుక ఎర్రా, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి ఎడ, జస్టిస్ మధుసూధనరావు బొబ్బిలి రామయ్యలను నియమించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు.. జస్టిస్ అవధానం


వివరాలు 2లో


## నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

- ట్విటర్ వేదికగా భావోద్వేగానికి లోనైన ప్రధాని మోదీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జనవరి 22:** ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ



బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో ఇది ఒక కీలక పరివర్తన, ప్రజల-ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని'


వివరాలు 2లో






## తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట

- రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు
- ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా
- తెలంగాణ వృద్ధిలో ఈ డేటా సెంటర్ మరో మైలురాయి : ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు

## సినీ పరిశ్రమలో ఐటి సోదాల కలకలం

### - తన ఒక్కడి ఇంటిపైనే జరగడంలేదన్న దిల్‌రాజు




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి22:** నగరంలోని పలువురు సినీ ప్రముఖుల ఇళ్లపై జరుగుతున్న ఆదాయ పన్నుశాఖ దాడులపై నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్‌రాజు స్పందించారు. ఐటీ సోదాలు తన ఒక్కడిపైనే జరగడం లేదని అన్నారు. ఇండస్ట్రీ మొత్తం మీద ఐటీ సోదాలు కొనసాగుతున్నాయని చెప్పారు. బుధవారం ఇంటి నుంచి బయటకు వచ్చిన ఆయన మీడియాకు అభివాదం చేస్తూ పై వ్యాఖ్యలు చేశారు. రెండో రోజు కూడా సినీ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ శాఖ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. దిల్ రాజు నివాసాలు, కార్యాలయంలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్, మ్యాంగో మీడియా కార్యాలయాల్లోనూ సోదాలు


వివరాలు 2లో





### రవితేజ మృతదేహాన్ని రప్పించే యత్నం: సిఎస్

## రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేదు

- సోయిలేని కాంగ్రెస్ పాలన
- దాడి చేసిన వారిపై కాకుండా బాధితులపై కేసులా..?
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి22:** రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు కూడా రక్షణ లేకుండాపోతుందని, కాంగ్రెస్ గూండాలు హద్దులు దాటుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో దివ్యాంగుడైన ఒక మాజీ ఎమ్మెల్యేకే రక్షణ లేదని.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుండగులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు. బీఆర్ఎస్‌కు భయపడి నల్గొండ రైతు


వివరాలు 2లో


## ఏడు పాయింట్లతో ఆప్ మేనిఫెస్టో

- బీజేపీని ఇరుకున పెట్టేందుకు ప్లాన్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 22:** ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడుతున్నాయి. ఈసారి అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంటోంది. పేద, మధ్య తరగతి ప్రజలను తమ వైపునకు తిప్పుకునేలా ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల హామీలను గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. మధ్య తరగతి ప్రజలను ఆకట్టుకునే ఏడు అంశాలను ఈ మేనిఫెస్టోలో పెంచుపర్చారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర వార్షిక బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో బీజేపీని ఆప్ కేంద్ర ప్రభుత్వం ముందుంచిన ఏడు



డిమాండ్లు ఇవే..కేంద్ర బడ్జెట్‌లో ఎడ్యుకేషన్ కేటాయింపులను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలి. ప్రైవేట్ స్కూల్ ఫీజులపై ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా చర్యలు


వివరాలు 2లో


## అర్హులందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు

- దరఖాస్తు చేసుకుంటే మంజూరు ఇస్తాం
- విపక్షాల రెచ్చగొట్టే ప్రయత్నాలను నమ్మొద్దు
- కరీంనగర్ జిల్లాలో మంత్రుల హామీ

**తొలి అక్షరం/కరీంనగర్,జనవరి22:** అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. పేదలందరికీ కార్డులు ఇస్తామని, ప్రతిపక్షాలు ఆరోపించినట్లు ఎవ్వరూ భయపడొద్దని మంత్రి చెప్పారు. వివిధ గ్రామసభల్లో మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పాల్గొని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు గ్రామసభలో ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తులు అన్నీ పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈరోజు దరఖాస్తు ఇచ్చినా రేషన్ కార్డు



ఇస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా, తెలంగాణ వ్యాప్తంగా జనవరి 21 నుంచి


వివరాలు 2లో

## తెలుగు రాష్ట్రాలకు పలువురు న్యాయమూర్తులు

(మొదటి పేజీ తరువాయి)

హరిహరనాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావులను నియమించింది. తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తులను ఎంపిక చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైంది. అందుకు పలువురు న్యాయమూర్తుల పేర్లను కేంద్రానికి సిఫార్స్ చేసింది. వీరి నియమాకానికి సంబంధించి.. ఈ రోజు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉంది. కానీ ప్రస్తుతం 28 మంది న్యాయమూర్తులే ఉన్నారు. ప్రస్తుతం కొలీజియం సిఫారసు చేసిన ఇద్దరూ వస్తే ఆ సంఖ్య 30కి చేరుతుంది. మరో ఏడుగురు న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే తెలంగాణ హైకోర్టులో పలు ఖాళీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు న్యాయమూర్తుల పేర్లను సిఫార్స్ చేశారు. వీరు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు.

## నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసింద ని ప్రధాని మోదీ అన్నారు. ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియజేయడంలో హితోదికంగా తోడ్పడ్డాయన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ఈ ఉద్యమాన్ని కింది స్థాయి నుంచి ఉధృతం చేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నానన్నారు. మన కుమార్తెల హక్కులను పరిరక్షించడాన్ని కొనసాగిద్దాం, వారి విద్యను నిర్ధారిద్దాం. కలిసికట్టుగా వారి కోసం ఎటువంటి వివక్ష లేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టిద్దాం. రాబోయే రోజుల్లో మన దేశ కుమార్తెలకు గొప్ప పురోగతిని, అవకాశాలను వస్తాయ్' అని మోదీ అన్నారు.

## ఇద్దరు ఆటోడ్రైవర్ల మధ్య ఘర్షణ

### - ఒకరిపై కత్తితో దాడి.. అక్కడికక్కడే మృతి

**తొలి అక్షరం/హనుమకొండ,జనవరి22:** ఇద్దరు ఆటోడ్రైవర్ల మధ్య జరిగిన గొడవ చివరకు ఒక ఆటో డ్రైవర్ ప్రాణం తీసింది. పట్టపగలే జరిగిన ఈ సంఘటన హనుమకొండలో చోటుచేసుకుంది. ఇద్దరు ఆటోడ్రైవర్ల మధ్య తలెత్తిన వివాదం కత్తి దాడికి దారితీసింది. ఈ క్రమంలో కత్తిపోట్లకు గురై తీవ్ర రక్తస్రావంతో ఓ ఆటో డ్రైవర్ నడిరోడ్డుపైనే దారుణహత్యకు గురయ్యాడు. హనుమకొండ పోలీస్ డివిజన్ సుబేదారి పీఎస్ పరిధిలో ఉన్న డీమార్ట్ ఎదురుగా ఘటన జరిగింది. ఆటో స్టాండ్ పక్కన ఇద్దరు ఆటో డ్రైవర్లు గొడవ పడుతున్న వీడియోలు వైరల్ అయ్యాయి. మడికొండకు చెందిన రాజ్ కుమార్‌పై మరో ఆటోడ్రైవర్ కత్తితో దాడి చేస్తుండగా.. విడిపించేందుకు ఓ వ్యక్తి తీవ్రంగా ప్రయత్నించాడు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పట్టపగలే నడిరోడ్డుపై హత్యకు గురైన వ్యక్తిని ఆటోడ్రైవర్ రాజ్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న సుబేదారి పీఎస్ పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు.

## రవితేజ మృతదేహాన్ని రప్పించే యత్నం: సిఎస్



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి22:** అమెరికాలో గుర్తు తెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో మరణించిన హైదరాబాద్ యువకుడు కొయ్యడ రవితేజ(26) మృతదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల శాఖ అధికారులకు లేఖ రాశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సి.ఎస్. ఈ లెఖను రాశారు. వీలైనంత త్వరగా ఆయన మృతదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆ లేఖ లో ఆమె విజ్ఞప్తి చేసారు.

## రవాణా రంగంలో పెట్టుబడులకు అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యుత్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు చేసినట్లు వివరించారు. దేశంలో అత్యధిక ఈవీ వాహనాల విక్రయాలు తెలంగాణలోనే జరుగుతున్నాయన్నారు. మొబిలిటీతో పాటు.. పర్యావరణ అనుకూల వ్యవస్థలు అవసరమని, అందుకే జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దు తున్నామన్నారు. రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టుకు సమీపంగా ఉండే ఏపీలోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేకంగా రోడ్డు, రైలు మార్గాలతో అనుసంధానం చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. నగరాల అభివృద్ధికి, భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ పునాది వంటిదన్నారు. తక్కువ ఖర్చు, వేగంగా చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయని సీఎం అన్నారు. కోటీ 20 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ లో దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యంత వేగవంత మైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని అన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని అందరినీ ఆహ్వానిస్తున్నాం. తక్కువ ఖర్చుతో ప్రజలు వేగంగా ప్రయాణించాలన్నది మా ప్రభుత్వ ఆకాంక్ష. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుంది. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. పర్యావరణహితంగా హైదరాబాద్ ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది మా అభిమతం. ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు హైదరాబాద్లో ఉండాలని కోరుకుంటున్నాం. ఎలక్ట్రిక్ వెహికిల్స్ పై మేము ప్రత్యేక దృష్టిని సారించాం. హైదరాబాద్ నగరంలో 1.2 కోట్లకు పైగా జనాభా ఉంది. దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నాం. ఇప్పుడున్న దానికంటే ఇది రెండింతలు ఎక్కువ. నేను నా బృందంతో కలిసి జ్యూరిచ్ నుంచి దావోస్ కు రైలులో ప్రయాణించాం. అదొక అందమైన అనుభూతిని కలిగించే ప్రయాణం. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నాం. ఆ రెండు రింగ్ రోడ్లను కలుపుతూ రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తాం. రింగ్ రోడ్లకు అనుబంధంగా రింగ్ రైల్వే లైను నిర్మించాలనే ఆలోచనలున్నాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అర్బన్ మొబిలిటీపై నా అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఇచ్చినందుకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ కు కృతజ్ఞతలు అని అన్నారు.

# తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట

- రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు
- ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా
- తెలంగాణ వృద్ధిలో ఈ డేటా సెంటర్ మరో మైలురాయి : ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి22:** తెలంగాణ ప్రభుత్వం దావోస్‌లో పెట్టుబడుల వేట కొనసాగిస్తోంది. ఇదివరకే యూనిలీవర్, హెచ్‌సీఎల్ లాంటి దిగ్గజ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. తాజాగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కంట్రోల్ ఎస్ ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు చేశారు. తెలంగాణలో అత్యాధునిక డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు తెలంగాణ బృందంతో భేటీ అనంతరం సంతకం చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ రూ. 10,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఓవరాల్ గా 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ రూపొందనుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలంగాణ ప్రతినిధులు అంచనా వేశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కంట్రోల్ ఎస్ వారు నెలకొల్పనున్న ఈ డేటా సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఐటీ సేవల సామర్థ్యం తెలంగాణలో పెరుగుఉందని, నగరంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో తెలంగాణ ఐటీ సేవలలో మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం చేసుకోవడంపై గర్వంగా ఉందన్నారు. యూనిలీవర్ తెలంగాణలో



పెట్టుబడులకు ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వినియోగ వస్తువుల తయారీలో యూనిలీవర్‌కు మంచి పేరుంది. కామారెడ్డిలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుతో పాట్లు బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు యూనిలీవర్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆపై టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ సైతం హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకొచ్చింది. 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో 5000 మందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేదు

(మొదటి పేజీ తరువాయి)

మహాధర్నాకు అనుమతి ఇవ్వలేదని.. ఫ్లెక్సీలు చింపి, ఏకంగా ఓ ప్రభుత్వ ఆఫీసులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గూండాలు దివ్యాంగుడైన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని బూతులు తిడుతూ పోలీసుల ముందే దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. దాడి చేసింది మంత్రి గూండాలు అయితే.. పోలీసులు భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఫైర్ అయ్యారు. ప్రశ్నించిన తమ నేతను అరెస్ట్ చేసి.. దాడి చేసిన వారిమీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇదీ కాంగ్రెస్ అరాచక పాలన తీరని మండిపడ్డారు. తమ నాయకుడు కంచర్ల భూపాల్ రెడ్డి మీద జరిగిన పాశవిక దాడిని ఖండిస్తున్నానన్నారు. బాధ్యులపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు ఇదిలాఉండగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ తలసాని శ్రీనివాసరావు ఇంట్లో సమావేశమయ్యారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో కంచెలు వేసి కాపాడిన ప్రభుత్వ పార్కులకు కాంగ్రెస్ పాలనలో రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చేతకాదనే నిజాన్నిహైదరాబాద్ ప్రజలు అర్థం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కట్టడాలు, నిర్మాణాల నిర్వహణ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడాలని ఈ ప్రభుత్వానికి సోయి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.

## ఏడు పాయింట్లతో ఆప్ మేనిఫెస్టో

(మొదటి పేజీ తరువాయి)



తీసుకోవాలి. ఉన్నత విద్య చదివే వారికి సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. హెల్త్ బడ్జెట్‌ను 10 శాతానికి పెంచాలి. అలాగే ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లింపులపై పన్ను రద్దు చేయాలి. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుత రూ.7 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర సరకులపై జీఎస్టీని ఎత్తివేయాలి. సీనియర్ సిటిజన్లకుబలమైన రిటైర్మెంట్ ప్లాన్, పెన్షన్ స్కీమ్స్ తీసుకురాలి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించాలి. దేశ వ్యాప్తంగా రైలు ప్రయాణ టికెట్లలో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ కల్పించాలి. పన్నుల ద్వారా వచ్చే సొమ్మును విద్యతో పాటు ద్రవ్యోల్బణం నుంచి మధ్యతరగతి వారిని కాపాడేందుకు తాము వినియోగిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ఛార్జీలు, నీటి ఛార్జీలను తగ్గించడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులను పెంచినట్లు గుర్తుచేశారు. ఆమ్ మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో ఢిల్లీ సీఎం అతిషి సైతం పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీలో బీజేపీ నేతలు రౌడీయిజం చేస్తున్నారంటూ అతిషి ఫైర్ అయ్యారు. ఇదిలా ఉండగా ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నారు. 70 స్థానాల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలుస్తున్న అభ్యర్థుల సంఖ్య పెరిగింది. అర్వింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మొత్తం 23 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థి పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు

(మొదటి పేజీ తరువాయి)

గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 24 వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పెద్దఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. కాగా, ఈనెల 26న నుంచి అర్హులకు రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేసింది. ఈ సర్వేలో చాలామంది తమకు రేషన్ కార్డులు లేవని ఎన్యూమరేటర్ల కు తెలిపారు. ఈ విషయాన్ని ఎన్యూమరేటర్లు పైఅధికారులకు చెప్పారు. అయితే తొలుత అంతా కులగణన సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని భావించారు. కానీ గ్రామసభలు పెట్టి నూతన కార్డులు ఇస్తామని మంత్రులు ప్రకటించారు. ఈ మేరకు దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. ఈ క్రమంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్‌లో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నలభై వేల మందికి మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారని.. కానీ మేం అర్హులందరికి రేషన్ కార్డులు ఇస్తామన్నారు.నలభై లక్షల రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేయనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఆరు కిలోల సన్నబియ్యం ఉచితంగా ఇవ్వబోతున్నామని రాష్ట్ర ప్రజలకు మంత్రి చెప్పారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. వ్యవసాయయోగ్యమైన భూములకి ఏడాదికి రూ.12 వేలు.. భూమిలేని రైతు కూలిలకి కూడా ఏడాదికి పన్నెండు వేలు ఇవ్వబోతున్నామని తెలిపారు. పెండింగ్‌లో నారాయణ పూర్ రిజర్వాయర్ పూర్తిచేసి తీరుతామని హామీ ఇచ్చారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి కావాలసిన నిధులు వెంటనే విడుదల చేస్తామని చెప్పారు. ప్రాజెక్టు ద్వారా ఇబ్బందులు పడే ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించాలనేది మా ప్రభుత్వ పాలసీ అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం లక్షల కోట్లు ఖర్చు చేసి తక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చిందని దుయ్యబట్టారు.రేషన్ కార్డుల జారీపై మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు. నారాయణపూర్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న నేపథ్యంలో రకరకాలుగా కొందరు మాట్లాడుతున్నారు.. ఈ సందర్భంగా జాబితాలో మీ పేర్లు లేవని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు.. ఎవరు ఎన్ని చెప్పినా నమ్మకండని సూచించారు. ఎవ్వరు ఆందోళన చెందవద్దని.. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని.. ఈ సారి లిస్టులో పేర్లు రాని వారు మళ్లీ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని మరోసారి బలంగా చెప్పారు.

## సినీ పరిశ్రమలో ఐటి సోదాల కలకలం

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయి. నిర్మాణ సంస్థల ఆదాయం, పన్ను చెల్లింపు మధ్య తేడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పలు సంస్థలకు చెందిన వ్యాపార లావాదేవీల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లను కూడా ఐటీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన పలు పత్రాలను ఐటీ అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రాథమిక ఆధారాలతో కేసు నమోదు చేశాకే సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం 55 బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి. సంక్రాంతికి భారీ బ్జడెట్‌తో సినిమాలు తెరకెక్కించిన నేపథ్యంలో దిల్ రాజు నివాసంలో సోదాలు జరగడం చర్చనీయాంశంగా మారింది. గేమ్‌ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం.. సినిమాల నిర్మాణానికి భారీగా వెచ్చించినట్లు చెబుతున్నారు. ఈ రెండు చిత్రాల కలెక్షన్ల నేపథ్యంలో తనిఖీలకు ప్రాధాన్యం సంతరించుకొంది.

# నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ గ్రామ సభలు

- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచందర్ నాయక్

**తొలి అక్షరం/నరసింహుల పేట జనవరి 22:** వాటి ఆధారంగా వెంటనే అర్హులను గుర్తించి పథకాలు ఇస్తాం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళు ్ల,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచందర్ నాయక్ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూఅర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది.గ్రామ సభలు,వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ,ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారు.ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ పంచాయితీ కార్యదర్శికి అప్లికేషన్ లు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి.ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు...వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా...?రైతు భరోసా



పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగింది.దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుంది.ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500కి గ్యాస్ ఆరోగ్య శ్రీ 5-10 లక్షలకు పెంచుకున్నం.రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం.ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం...గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశాం.ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈ నెలలోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయి.ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు..అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయి.గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలి.కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల,ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలి.వారికి కాంగ్రెస్ క్యాడర్ అండగా నిలబడాలి! ఉండాలని కార్యకర్తలకు సూచించారు



## పాఠశాలకు కుర్చీల బహూకరణ

**తొలి అక్షరం/నర్సింహులపేట,జనవరి22:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8 కుర్చీలను బహుకరించారు.ఈ సందర్భంగా రాజీవ్ యూత్ అధ్యక్షుడు దోమల యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని గ్రామానికి,మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు కాస యాకయ్య,గౌని యాదగిరి,నిమ్మల శీను తదితరులు ఉన్నారు.

## షేక్ నజీర్ కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్‌ను అందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సపవత్ రాందాస్



**తొలి అక్షరం/బయ్యారం: జనవరి 22:** మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో మన ప్రియతమ నాయకుడు మన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం,కనకయ్య సహకారంతో వచ్చిన 20వేల రూపాయల సీఎం ఆర్ ఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కును షేక్ , నజీర్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సపవత్, రాందాస్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సింగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి గంగావత్, గోపాల్ నాయక్, చాట్ల వెంకన్న, బానోతు చంద్రు నాయక్, చెరుకుపల్లి రవి,చుంచు రాంబాబు, గుగులోత్ లక్ష్మణ్, జీనుగు వెంకన్న, గంగావత్ బీముడు,గంగవత్, రవి నాయక్,భదావత్,కళ్యాణ్, మంగీలాల్, అమర్ సింగ్, గణేష్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలానికి చెందిన పుల్యాల రమ-కీ.ఎ.శే.ఎ.యాకయ్య రెండవ పుత్రిక పూల్యాల హరిక- నవీన్ నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,చల్లా శ్రీపాల్ రెడ్డి,కుసుమ చెన్నకేశవులు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ , పట్టణ అధ్యక్షులు ముద్దరబోయిన శ్రీకాంత్, వనం యాకంతం,అరూరి మనోజ్ పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు: మూల మధుకర్ రెడ్డి

**తొలి అక్షరం/బయ్యారం: జనవరి 22:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో చర్లపల్లి గ్రామపంచాయతీ గ్రామ సభలో పాల్గొన్న బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తరగతిగ చేయలేకపోయినా లేట్ అయినప్పటికీ కాంగ్రెస్ రాష్ట్రప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్నప్పటికీ కొత్త రేషన్ కార్డులు, ఇంద్రమ్మ ఇల్లు , రైతు భరోసా లాంటి ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చి అర్హులైన వారందరికీ ఈ పథకాలు అందుతాయి ఎవరు కూడా అదేర పడవలసిన అవసరం లేదు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ, స్పెషల్ ఆఫీసర్, బయ్యారం మండలం ఎంఈఓ సొసైటీ డైరెక్టర్ వేల్పుల శీను, . భద్రాద్రి కొత్తగూడెం యూత్ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి, వెంకటపతి. పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ఒక నిమిషం వేచి చూడు పోస్టర్ని ఆవిష్కరించిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మోతే వరుణ్ నూతనంగా మీనం యూట్యూబ్ ఛానల్ ద్వారా ఈనెల 24వ,తారీఖు విడుదల కాబోతున్న ఒక నిమిషం వేచి చూడు అనే పాటకు సంబంధించిన పోస్టర్ని విడుదల చేసిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి సందేశం ఇచ్చే విధంగా ఈ యొక్క పాట ఉంటుందన్నారు. కావున ప్రేక్షకులు అందరూ ఈ యొక్క పాటను వీక్షించి ఆదరించలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు,ఈదునూరు సాయి కృష్ణ,చల్లా శ్రీ పాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,నెక్కొండ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మధురమైన శ్రీకాంత్,మేరుగు విజయ్,బూరుగు నరేష్, ఎండి అప్జల్,కక్కెర్ల నాగయ్య,తాళ్ల పెల్లి చెన్నకేశవులు, వనం ఏకాంతం,ఉసిల్ల రాజు,బోల్లబోయిన రాజు, మోతే విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో పాత్రికేయులకు సహాయం చేయండి

- ఎమ్మెల్యేలు పెద్దమనుసుతో జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
- పబ్బతి సుధాకర్ నెక్కొండ మండల ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభల్లో ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తులు చేసుకున్న జర్నలిస్ట్ లందరికీ నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, అధికారులు పెద్దమనుసుతో సహకరించాలని నెక్కొండ మండల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పబ్బతి సుధాకర్ (ప్రజా గొంతుక) కోరారు. వరంగల్ జిల్లాలో ములుగు, నర్సంపేట, పరకాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మండలాలు ఉన్నాయ ని మంత్రి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, లు



తమ నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా సహకరించాలని కోరారు. నిరంతరం అనేక వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కుంటూ, ప్రభుత్వానికి, ప్రజలకు మద్య వారధిగా ఉంటూ, మండలాల్లో విలేకరులుగా పనిచేస్తున్న జర్నలిస్ట్ లు ఆ..మండలంలోని వేరు.., వేరు గ్రామాలకు చెందినవారై ఉంటారని, ఏ..గ్రామంలోనైనా ఒక్కరిద్దరు జర్నలిస్ట్ ల కన్నా ఎక్కువగా ఉండరన్నారు. గ్రామానికి వచ్చే ఇందిరమ్మ ఇండ్లలో ఒకటి మండల కేంద్రంలో అయినా రెండు గృహాలను జర్నలిస్ట్ లకు అందజేయడం ప్రజాప్రతినిధులకు, అధికారులకు పెద్ద సమస్య కూడా కాదని, కొయ్యడ సుధాకర్ (తొలి అక్షరం) తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని వారి స్వంత గ్రామాల్లో కావచ్చు మండల హెడ్ క్వార్టర్ లో కావచ్చు, జర్నలిస్ట్ లు దరఖాస్తు చేసుకుంటే ఆ దరఖాస్తులను ప్రత్యేకంగా భావించి ఖచ్చితంగా మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని నెక్కొండ మండల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పబ్బతి సుధాకర్ ఎమ్మెల్యే లను, అధికారులను కోరారు. వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, సమాచార ప్రసారశాఖల మంత్రి అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ అంశాన్ని పరిశీలించి సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని, ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యే లకు, జిల్లా కలెక్టర్ కు జర్నలిస్ట్ ల న్యాయమైన డిమాండ్ నెరవేర్చే విధంగా సూచన చేయాలని, పబ్బతి సుధాకర్ (ప్రజా గొంతుక) నెక్కొండ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, కొయ్యడ సుధాకర్ (తొలి అక్షరం ) నెక్కొండ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు,మరియు మండలం రిపోర్టర్స్ అభ్యర్థించడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్లకు పాత్రికేయులకు ప్రాధాన్యత ఇవ్వండి

- జర్నలిస్ట్‌ల పట్ల మనస్సు ఉంటే మార్గం ఉంటుంది
- టియు డబ్ల్యూజే(ఐజేయు)జిల్లా అధ్యక్షులు సీహెచ్ శ్రీనివాస్



**తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి 22:** ప్రజా పాలన ప్రభుత్వంలో పాత్రికేయులకు ప్రాధాన్యత ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ కోరారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభల్లో ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తులు చేసుకున్న జర్నలిస్ట్ లందరికీ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు పెద్దమనుసుతో సహకరించాలని కోరారు. మహబూబాబాద్ జిల్లాలో ములుగు, డోర్నకల్, మహబూబాబాద్, పాలకుర్తి, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మండలాలు ఉన్నాయని, ములుగు, డోర్నకల్, మహబూబాబాద్, పాలకుర్తి ఇల్లందు, ఎమ్మెల్యేలు మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, డాక్టర్ భూక్యా మురళి నాయక్, యశస్విని రెడ్డి కోరం కనకయ్య లు తమ నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా సహకరించాలనికోరారు, నిరంతరం అనేక వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కుంటూ, ప్రభు త్వానికి, ప్రజలకు మద్య వారధిగా ఉంటూ,మండ లాల్లో విలేకరులుగా పనిచేస్తున్న జర్నలిస్ట్ లు ఆ మండలంలోని వేరు వేరు గ్రామాలకు చెందినవారై ఉంటారని, ఏ గ్రామంలో నైనా ఒక్కరిద్దరు జర్నలిస్ట్ ల కన్నా ఎక్కువగా ఉండరన్నారు. గ్రామానికి వచ్చే ఇందిరమ్మ ఇండ్లలో ఒకటి, రెండుగృహాలను జర్నలిస్ట్ లకు అందజేయడం ప్రజాప్రతినిధులకు, అధికారులకు పెద్ద సమస్య కూడా కాదని మనస్సు ఉంటే మార్గం లేకపోదని, ఇందిరమ్మ ఇండ్లు కావాలని వారి స్వంత గ్రామాల్లో జర్నలిస్ట్ లు దరఖాస్తు చేసుకుంటే వాటిని ప్రత్యేకంగా భావించి ఖచ్చితంగా మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే లను, అధికారులను మహబూ బాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, సమాచారప్రసార శాఖల మంత్రి అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈఅంశాన్ని పరిశీలించి సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యే లకు, జిల్లా కలెక్టర్ కు జర్నలిస్ట్ లకు న్యాయమైన డిమాండ్ నెరవేర్చే విధంగా సూచన చేయాలని ఈ సందర్భంగా వెల్లడించారు.

## మాదిగలు ఫిబ్రవరి 7న ప్రతి ఇంటికి తాళం వేయాలి

- లక్ష డప్పులు వేల గొంతుకుల సభకు తరలి రావాలి
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐనాల వెంకన్న

**తొలి అక్షరం/మరిపెడ, జనవరి 22:** ఎస్సీ వర్గీకరణ అమల్లోకి తేవాలని కోరుతూ ఫిబ్రవరి 7 న హైదరాబాద్లో తలపెట్టనున్న వెయ్యి గొంతులు లక్ష డప్పుల సభ ను విజయవంతం చేయాలని మరిపెడ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఐనాల వెంకన్న ఆధ్వర్యంలో మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మరిపెడ మండల కార్యదర్శి రాంపొంగు యశ్వంత్, అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు పోలెపాక ఎల్లయ్య, పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు జరుగకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 30 ఏళ్లుగా జరుగుతున్న మన ఉద్యమంలో నేడు మన లక్ష్యాసాధన దిశగా జాతి కళాకారులు, నాయకులు ముందుకు వచ్చి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొవాలన్నారు. కళాకారులు ఏకమై సంఘటిత శక్తిగా మన జాతిని పల్లె పల్లెనా, వాడ వాడన చైతన్యం రగిలచ్చాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ఉన్న డప్పులతో హైదరాబాద్ దద్దరిల్లేలా లక్ష డప్పుల వేల గొంతుకల సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి డోర్నకల్ నియోజకవర్గం అధ్యక్షులు జినక స్వామి, హనుమకొండ రంగన్న, ప్రసాద్, మాదిగ జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షుడు చింత వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వడ్లకొండ బాబు , వడ్లకొండ వెంకన్న, గ్రామ అధ్యక్షులు వడ్లకొండ మల్సూర్, కలకొండ మహేష్, వడ్లకొండ వీరన్న, తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్లకు విలేకరులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- పాత్రికేయులకు ఇండ్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి
- టీజేఏ (ఎన్.యు.జె).ఐ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్

**తొలి అక్షరం/నర్సింహులపేట,జనవరి 22:** ప్రజా పాలన ప్రభుత్వంలో పాత్రికేయులకు ప్రాధాన్యత ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని టీజేఏ (ఎన్.యు.జె).ఐ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. ప్రస్తుతం కొనసా గుతున్న ప్రజాపాలన గ్రామసభల్లో ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తులు చేసుకున్న జర్నలిస్ట్ లందరికీ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు పెద్దమనసుతో సహకరించాలని కోరారు. మహబూబాబాద్ జిల్లాలో ములుగు, డోర్నకల్, మహబూబాబాద్, పాలకుర్తి, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మండలాలు ఉన్నాయని, ములుగు, డోర్నకల్, మహబూబాబాద్, పాలకుర్తి, ఇల్లందు, ఎమ్మెల్యేలు మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, డాక్టర్ భూక్యా మురళి నాయక్, యశస్విని రెడ్డి, కోరం కనకయ్య లు తమ నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా సహకరించాలని కోరారు. నిరంతరం అనేక వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కుంటూ, ప్రభు త్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ,మండ లాల్లో విలేకరులుగా పనిచేస్తున్న జర్నలిస్ట్ లు ఆ మండలంలోని వేరు వేరు గ్రామాలకు చెందినవారై ఉంటారని, ఏ గ్రామంలో నైనా ఒక్కరిద్దరు జర్నలిస్ట్ ల కన్నా ఎక్కువగా ఉండరన్నారు. గ్రామానికి వచ్చే ఇందిరమ్మ ఇండ్లలో ఒకటి, రెండుగృహాలను జర్నలిస్ట్ లకు అందజేయడం ప్రజాప్ర తినిధులకు, అధికారులకు పెద్ద సమస్య కూడా కాదని మనస్సు ఉంటే మార్గం లేకపోదని, ఇందిరమ్మ ఇండ్లు కావాలని వారి స్వంత గ్రామాల్లో జర్నలిస్ట్ లు దరఖాస్తు చేసుకుంటే వాటిని ప్రత్యేకంగా భావించి ఖచ్చితంగా మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే లను, అధికారులను మహబూ బాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, సమాచారప్రసార శాఖల మంత్రి అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈఅంశాన్ని పరిశీలించి సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యే లకు, జిల్లా కలెక్టర్ కు జర్నలిస్ట్ లకు న్యాయమైన డిమాండ్ నెరవేర్చే విధంగా సూచన చేయాలని ఈ సందర్భంగా వెల్లడించారు.



# తిరగబడ్డ జనం.. గ్రామసభల్లో రచ్చరచ్చ

- పథకాలకు లబ్ధిదారుల ఎంపికపై విమర్శలు
- పలుచోట్ల అధికారులను నిలదీసిన అధికారులు
- దళిత మహిళను తిట్టిన కాంగ్రెస్ లీడర్

**తొలి అక్షరం/నర్సింహులపేట జనవరి 22:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన గ్రామసభలు రచ్చరచ్చ అయ్యాయి. ఇందిరమ్మ ఇండ్లు తమకు ఎందుకు రాలేదు..? రేషన్ కార్డులు ఎందుకు రాలేదు..? ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్డు ఏది..? ప్రభుత్వ విడుదల చేసిన జాబితాలో తమ పేర్లు ఎందుకు లేవు..? రుణమాఫీ ఎందుకు చేయలేదు..? రైతు భరోసా ఏది..? ఇలా గ్రామసభల్లో ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు. బుధవారం మండలంలోని పడమటిగూడెం, కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం, గ్యామ తండా, పెద్దనాగారం గ్రామసభలో పథకాలను అనర్హులను ఎంపిక చేశారంటూ అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల లిస్టుల్లో అవకతవకలు జరిగాయని అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకే ఇచ్చారని వార్డు ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన వారి లిస్టును రద్దు చేసే వరకు కొత్త అప్లికేషన్లు పెట్టుకోబోమని తేల్చిచెప్పడంతో అధికారులు చేసేదేంలేక అక్కడినుంచి వెళ్లిపోయారు.గ్రామసభలో ఆరు గ్యారెంటీలపై అధికారులను నిలదీశారు. రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ కాలేదని, తులం బంగారం ఇవ్వలేదని అధికారులను ప్రశ్నిస్తున్నారు. అర్హులైన లబ్ధిదారుల పేర్లు జాబితాలో లేవని మండల స్పెషల్ ఆఫీసర్లను, అధికారులను, పంచాయతీ కార్యదర్శులను గ్రామస్తులు నిలదీశారు. పడమటి గూడెం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దళిత మహిళపై దురుసుగా ప్రవర్తించారు. జరిగిన గ్రామసభలో ఒక దళిత మహిళ తనకు రైతు ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇల్లు రాలేదని తనకు గుంట భూమి కూడా లేదని ప్రశ్నిస్తుండగా అక్కడే ఉన్న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూతు పదజాలంతో తిడుతూ, 10 సంవత్సరాల నుండి ఏం పీకావ్ అని మహిళను గౌరవం లేకుండా తిట్టారు. ఇది విన్న గ్రామ ప్రజలు గ్రామ కాంగ్రెస్ నాయకుల పద్ధతి ప్రశ్నిస్తే దాడులు చేస్తారని ప్రజలు వాపోయారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో మాధవి, ఎంపీఓ యాకయ్య, ఏవో వినయ్ కుమార్, డాక్టర్ సౌమ్య, ఎంఈఓ రామ్మోహన్ రావు, సుగుణ, ఆర్ఐ అఖిల్, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# గ్రామాలలో గ్రామసభలు

- ప్రజాపాలనలో అర్హులు అయినా కూడా లిస్టులో పేర్లు గల్లంతు





**తొలి అక్షరం/పెద్దవంగర జనవరి 22:** మండల కేంద్రంలో వడ్డే కొత్త పెల్లి చిట్యాల బొత్తల తండా పలు గ్రామపంచాయతీ కార్యాలయం లలో జరిగిన ప్రజా పాలన దరఖాస్తులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆహార భద్రత కార్డు పథకాల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారు పేదవారైన పేర్లు అర్హులైన కూడా లిస్ట్ లో పేర్లు రాకపోవడంతో పేద ప్రజలు గ్రామసభలో ప్రజా ప్రతినిధుల మీద అగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు పథకాలకు అర్హులైన వారిని నియమించాలని రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు గురికాకుండా ఉండాలని ప్రజలు ప్రజాప్రతినిధులకు తెలియజేసినారు. ఎంపీడీవో వేణుమాధవ్. ఆర్ ఐ లస్కర్. ఏఈఓ యశస్విని. పంచాయతీ కార్యదర్శులు పరమేష్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ ఏర్పాటు

- ఆందోళన అవసరం లేదు అందరికీ లబ్ధి చేకూరుతుంది
- ప్రజాపాలన గ్రామసభల్లో కాంగ్రెస్ పార్టీ యువనాయకులు అనిల్ రెడ్డి



**తొలి అక్షరం/నందిగామ, జనవరి22:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందకూడదని నిరంతరాయంగా జరిగే ఈ ప్రక్రియ ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అనిల్ రెడ్డి పేర్కొన్నారు. నందిగామ మండలం మామిడి పల్లి లో నిర్వహించిన గ్రామసభల్లో మండల ప్రత్యేక అధికారి గ్రామ పంచాయతీ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామం పెద్దలు లతో కలిసి గ్రామసభల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 26వ తేదీ నుంచి అమలయ్యే రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత గల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం చేపట్టిన ఈ గ్రామసభలలో అర్హత గల వారిని గుర్తించాలని, ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్,జీపీ సిబ్బంది,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్, ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి,సినియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,బాల్ రెడ్డి,లక్ష్మా రెడ్డి,కె శ్రీను,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాజీ పాలకవర్గ సభ్యులు,మహిళా సంఘం నాయకులు,గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్లంపల్లిలో ప్రజా పాలన

- గ్రామ సభలో ఎమ్మెల్యే, అధికారులను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, జనవరి22:** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం ఎల్లంపల్లి లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందని తెలిపారు. గ్రామ సభ అనంతరం గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.గ్రామ సభకు విచ్చేసిన అధికారులను, ఎమ్మెల్యేని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తహసిల్దార్ పార్థిసారధి, ఎంపీడీఓ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయి మండల కమిటి ఎన్నిక..

- బీసీ రాజ్యాధికార మండల అధ్యక్షులు వరి పెల్లి ఉప్పలయ్య ...

**తొలిఅక్షరం/నెల్లికుదురు,జనవరి 22:** బీసీ రాజ్యాధికార సమితి మండల కమిటీని పూర్తి స్థాయిలో వెయ్యడం జరిగిందని బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులు వరి పెల్లి ఉప్పలయ్య వెల్లడించారు.బుదవారం స్థానిక విశ్రాంతి భవనంలో మండల అధ్యక్షులు వరి పెల్లి ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పూర్తి స్థాయి మండల కమిటీని ప్రకటిస్తూ నూతన మండల కార్యదర్శి గా మదనతుర్తి గ్రామానికి చెందిన కొప్పు శ్రీను,మండల ఉ పాధ్యక్షులుగా సింగారం ప్రసాద్,గొల్లపల్లి యాదగిరి,నారబోయిన మల్లయ్య, సహాయ కార్యదర్శిగా బండారు సారంగం,కత్తుల అశోక్ యాదవ్,కోశాధికారి గా వేముల సంపత్ మంచాల వెంకన్న యాదవ్,కార్యవర్గ సభ్యులు గా మామిడాల లోకేష్,తోడుసు ఉపేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల మౌనేందర్ తదితరులు పాల్గొన్నారు.





# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ మండల నాయకుడు బత్తిని రామమూర్తి గౌడ్

**తొలిఅక్షరం/బయ్యారం, జనవరి 22:** మహబూబాబాద్ జిల్లా బాలాజీ పేట గ్రామపంచాయతీలోని ఈరోజు జరిగిన కార్యక్రమంలోని జేగ్ని తండా కు చెందిన లాకావత్, మక్కు తల్లి గారైన లాకావత్,దర్జన్ ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్లో ఖర్చు చేసినటువంటి డబ్బులకు గాను ఇల్లందు ఎమ్మెల్యే గౌరవ కోరం,కనకయ్య సహకారం తో సీఎం సహాయ నిధి నుండి 41 వేల రూపాయల చెక్కును ఇప్పించగా వారి యొక్క కుటుంబ సభ్యులకు ఆ చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రజలందరికీ ఈ పథకాలను వర్తింప చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది:తాత గణేష్



**తొలిఅక్షరం/బయ్యారం, జనవరి 22:** మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ బయ్యారం మండల అధ్యక్షులు తాత గణేష్ మాట్లాడుతూ బయ్యారం మండలంలోని ఉన్నటువంటి 29 గ్రామపంచాయతి ప్రజలు అందరూ గ్రామా సభకు హాజరై మీ హక్కుల ను డిమాండ్ చేయండి అని ఆయన అన్నారు. అర్హులైన ప్రజలందరికీ కచ్చితంగా రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణం, రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి 12,000/-, నిరుపేదలకు 12,000/- అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




**తొలిఅక్షరం/నెల్లికుదురు,జనవరి 22:** సిపిఎం రాష్ట్ర 4 వ మహాసభల పోస్టర్లను ఘనంగాఆవిష్కరించారు.బుధవారం నెల్లికుదురు మండల అంబేద్కర్ సెంటర్లో సిపిఎం రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్ ఆవిష్కరించగా ఈ సందర్భంగా సిపిఎం నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపేల్లి సైదులు పాల్గొని మాట్లాడుతూ,ఈ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలో ఈనెల 25నుంచి 28వరకు జరుగుతున్నయని కార్మిక కర్షక విద్యార్థుల మహిళల దళితుల వ్యవసాయ కార్మికుల రైతుల అసంఘ టిత కార్మికుల ప్రజా సమస్యలపై గత మూడు సంవత్సర కాలంలో నిర్వహించిన ప్రజా పోరాటాలను చర్చించి రాబోయేకాలంలో ప్రజా పోరాటాలకు గట్టి పునా దులు వేయడానికి ఈ మహాసభలో చర్చించి ప్రజా సమస్యల పరిష్కారానికి దిశ నిర్దేశంఇస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే పునాదిగా ఎర్రజెండా మార్గంలో ప్రజలను సమీకరించి సమరశంఖం పూరించడానికి ఈ మహాసభల సందర్భంగా ఈనెల25 న సంగారెడ్డి జిల్లాలోజరిగే బహిరంగ సభను ప్రజలంతా అధిక సంఖ్యలోపాల్గొని జయ ప్రదంచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్, రాము, బిక్షం, సాగర్ ,శ్రావణ్, సాయి నవీన్ ,అరుణ్, యాకుబ్ పాషా మహేష్ ,సాయి రామ్ చరణ్ ,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిందుకుల సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక

**తొలి అక్షరం/నర్సంపేట, జనవరి23:** శ్రీలక్ష్మీ నరసింహస్వామి చిందు కుల సంఘం నర్సంపేట డివిజన్ (శ్రీ లక్ష్మీనరసింహస్వామి) చిందు సంఘం నూతన ఏర్పాటు జరిగినది ఇందులో భాగంగా నూతన అధ్యక్షుడు ఉపాధ్య క్షుడు పదవులు ఎన్నుకోవడం తోపాటు,కుల పెద్ద మనుషులు సంఘ సభ్యులు అందరూ కలిసి సంఘ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారులను ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులు గడ్డం వేణు ఉపాధ్యక్షులు గడ్డం యాకంభ్రం (లింగగిరి ) కోశాధికారి గడ్డం ప్రజాపతి కుల పెద్దమనిషి గడ్డం మహేష్ రెండవ పెద్దమనిషి గడ్డం సారంగపాణి మూడో పెద్దమనిషి గడ్డం సారయ్య సంఘ సభ్యుల సమక్షంలో నూతనంగా అధ్యక్షుడు ఎన్నుకోవడం జరిగినది.



# మోత్కుల గూడ గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ ఏర్పాటు




**తొలి అక్షరం/నందిగామ, జనవరి22:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం,నందిగామ మండలంలోని మోత్కూల గూడ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ప్రజాపాలన గ్రామసభల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రెవిన్యూ డిపార్ట్మెంట్ (జూనియర్ అసిస్టెంట్ )రమేష్,గ్రామపంచాయతి సెక్రటరీ చెన్నయ్య,ప్రత్యేక అధికారి నరేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందకూడదని నిరంతరాయంగా జరిగే ఈ ప్రక్రియ ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. జనవరి 26వ తేదీ నుంచి అమలయ్యే రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత గల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం చేపట్టిన ఈ గ్రామసభలలో అర్హత గల వారిని గుర్తించి,ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, సిబ్బంది యంత్రాంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ యువకులు, మహిళలు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/ఫరక్ నగర్, జనవరి 22:** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మొత్తం 61 ( రూ". 22,24,500/- ) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఈ రోజు ఉదయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నాము అని తెలిపారు. సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని,సి.ఎం రిలీఫ్ ఫండ్ అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. ప్రజలందరికీ సీ.ఎం.ఆర్.ఆఫ్ అప్లికేషన్ల పై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు, నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అపహాన్న హస్తం కోసం సీనియర్ జర్నలిస్టు ఎదురు చూపు..!!

- జర్నలిస్ట్ సంఘాలు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
- కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్టు చంద్ర మౌళి..

**తొలిఅక్షరం/నెల్లికుదురు,జనవరి 22:** బాధపడుతూ చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని దాతల అపహన్న అందించాలని,జర్నలిస్టు యూనియన్ నాయకులు,జర్నలిస్ట లు స్పందించి ఆర్థిక సాయం అందించాలని సీనియర్ జర్నలిస్టు చంద్ర మౌళి వేడుకుంటున్నారు.నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్ గత పది సంవత్సరాలుగా (నవతెలంగాణ) రిపోర్టర్ గా కొనసాగుతున్నారు.ఇటీవల ఆకస్మికంగా అనారోగ్యానికి గురయ్యారు, చికిత్స నిమిత్తం హైదారాబాద్ కు తరలించగా అక్కడి వైద్యులు పరీక్షించి కిడ్నీ సంబంధిత వ్యాధికి గురియేట్క నట్లు నిర్ధారించారు.కిడ్నీ మార్పిడి చేయవలసిందిగా వైద్యులు సిఫారసు చేశారు.కానీ ఆర్థిక స్తోమత లేక ప్రస్తుతం డయాలసిస్ కొనసాగిస్తున్నారు.ఆర్థిక స్తోమత రోజువారి మందులకు, అద్దె గదులకు ఖర్చులకు నిమిత్తం ఆర్థిక ఇ ఇబ్బంది పడుతున్నాడు."కాపాడుకుందాం మన వంతు కొంత సాయం చేద్దాం!ప్రాణాన్ని కాపాడుదాం,ఇకా మీదట జరిగే చికిత్సకు ఆర్థిక సాయం చేయవలసిందిగా జర్నలిస్టు చంద్ర మౌళి జిల్లా జర్నలిస్టు మిత్రులకు,యూనియన్ నాయకుల కు ప్రజా ప్రతినిధులకు అధికారులను,స్వచ్ఛంద సంస్థలను అభ్యర్థి స్తున్నారు.దాతలు మానవత దృక్పథంతో ఫోన్ పే లేదా గూగుల్ పేనెంబర్ (8179113197)కు మీకు తోచిన సహాయం చేయవలసిందిగా కోరుచున్నారు.




# గ్రామీణుల వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగం

- కొండారెడ్డిపల్లి గ్రామంలో కానం ప్రేమ్ కుమార్ గౌడ్ ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన రవీందర్ యాదవ్




**తొలి అక్షరం/కేశంపేట, జనవరి22:** ఆరుగాలం కష్టపడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకుంటూ వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న గ్రామీణుల ఆరోగ్యాలను సంరక్షించేందుకు సామాజికంగా నాయకులు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని కేశంపేట మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ యువనేత వై రవీందర్ యాదవ్ అన్నారు. కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం గ్రామస్తులు ఉద్దేశించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాన్ని తమ పార్టీ నాయకులు ఎంతో ఉదారంగా ఏర్పాటు చేయడం విశేషమని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, పీఎసీఎస్ ఛైర్మన్ జగదీశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, పీఎసీఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి, నాయకులు యారం శేఖర్ రెడ్డి, జమాల్ ఖాన్, మల్లేష్ యాదవ్, భూపాల్ రెడ్డి, వెంకటేష్, రాము, మురళీ, బీరప్ప, ఆంజనేయులు, జగన్మోహన్ రెడ్డి, అసిఫ్, దశరథ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# టెంపుల్ సిటీ ఆఫ్ నేషన్‌గా యాదాద్రి

- లక్ష్మి నరసింహ స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షిణలో ఎమ్మెల్సీ కవిత
- గిరి ప్రదక్షిణలో ఎమ్మెల్సీ కవిత వెంట ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి యాదాద్రిలో ఉన్నటువంటి పుష్కరిణి విరజా నదిగా ప్రజలు భావిస్తారు
- 1200 కోట్ల రూపాయలతో ఆలయం నిర్మించడానికి లక్ష్మీ నరసింహ స్వామి కెసిఆర్‌కు శక్తిని ప్రసాదించాడు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత




**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి22:** స్వయానా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కెసిఆర్ కు శక్తిని ప్రసాదించి ఆలయ నిర్మాణానికి పూనుకునేలా కృప కల్పించాడని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున గిరి ప్రదక్షిణలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఏళ్ల తరబడి నిలబడేలా తెలంగాణ ప్రజల కొంగుబంగారంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని కేసీఆర్ మహాద్భుతంగా నిర్మించారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున ఎమ్మెల్సీ కవిత యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణ లో పాల్గొని అనంతరము స్వామివారిని దర్శించుకోగా వేద పురోహితులు ఆమెను ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 1200 కోట్ల రూపాయలతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సుందరంగా నిర్మించారని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన చిన్న చిన్న పనులను కూడా పూర్తి చేయాలని ఆమె కోరారు. రాజకీయాలకు అతీతంగా గుడిని అభివృద్ధి చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని, ప్రతినెల ఒకరోజు నిర్వహిస్తున్న గిరిప్రదక్షిణలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. 5 రూపాల్లో ఇక్కడి లక్ష్మీనరసింహస్వామిని ఆరాధిస్తూ ఉంటామని, లక్ష్మీ నరసింహ స్వామి దయ ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజలపై ఉండాలని, గిరి ప్రదక్షిణ లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులకు, తెలంగాణ జాగృతి నాయకులకు కార్యకర్తలకు లక్ష్మీ నరసింహ స్వామి అనుగ్రహం వలన విశేషమైన శక్తి లభించాలని ఆమె ఆకాంక్షించారు.ఎమ్మెల్సీ కవిత వెంట ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి తో పాటు మాజీ విప్ సునీత మహేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు పైల శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, బిక్షమయ్య గౌడ్, క్యామా మల్లేష్, మాజీ ఎమ్మెల్సీలు ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ జాగృతి నాయకులు మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, అశేష భక్తజనం పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహాలు పడొద్దు...

- అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు
- స్పెషల్ ఆఫీసర్ వెంకట శివప్రసాద్....



**తొలి అక్షరం/జూలపల్లి:** జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో భాగంగా... స్పెషల్ ఆఫీసర్ వెంకట శివప్రసాద్, ఆర్ఐ సందీప్ రెడ్డి, ఏఈఓ రాకేష్, పంచాయతీ కార్యదర్శి నేరేడుగోమ్మ సాగర్ రావు లు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ... నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం అందించి..... అర్హులను గుర్తించేందుకు వార్ సభలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని సంక్షేమ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ వారు సభను ఏర్పాటు చేయడం జరిగిందని లిస్టులో పేర్లు రానివారు అర్హులు ఉంటే గ్రామపంచాయతీ కార్యదర్శి అప్లికేషన్ ఇవ్వగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 3టీ టీవీ నూతన క్యాలెండర్‌నీ ఆవిష్కరించిన నందిగామ పోలీస్ స్టేషన్ సీఐ ప్రసాద్

**తొలి అక్షరం/నందిగామ, జనవరి22:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్‌లోని,నందిగామ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో 3 టీ టీవీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ సీఐ ప్రసాద్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నడుస్తున్న మీడియాకు వారు నూతన సంవత్సరం,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గం 3టీ టీవీ రిపోర్టర్ వానరసి జగన్, పాత్రికేయులు,పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# న్నేనేల్ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దంపతులు

**తొలి అక్షరం/నెన్నెల్:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం నేన్నల్ మండలం ప్రజలకి ఎమ్మెల్యే గడ్డం వినోద్ - రమ దంపతుల కూతురు గడ్డం వర్ష అరుణ్ దంపతుల ఆధ్వర్యంలో గత నెలలో హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా కంటి వైద్య నిపుణులను తీసుకొచ్చి బెల్లంపల్లి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నెన్నల్ మండల ప్రజలకు కంటి పరీక్షలు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. పాల్గొన ఎమ్మెల్యే దంపతులు.బెల్లంపల్లి పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ని బుధవారం ఎమ్మెల్యే గడ్డంవినోద్ రమ దంపతులు సందర్శించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి వైద్యులతో సమావేశం నిర్వహించి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని ఆదేశించారు. డాక్టర్ అజయ్ చక్రవర్తికి బృందానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, శ్రీధర్,నాయకులు బండి ప్రభాకర్, ముచ్చర్ల మల్లన్న , బొమ్మెన హరీష్ గౌడ్ , గట్టు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# 807కిలోల గంజాయిని దహనం చేసిన పోలీసులు

**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 22 :** తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిని దహనం చేశారు. 32కేసుల్లో స్వాధీనం చేసుకున్న దాదాపు రూ.2.1కోట్ల విలువ గల 807కిలోల గంజాయిని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీ రవి ఆధ్వర్యంలో కాజీపేట మండలం అమ్మవారిపేట శివారు ప్రాంతంలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్లో గంజాయిని దహనం చేశారు.

# డయల్ యువర్ డిఎంకు అనూహ్య స్పందన

**తొలి అక్షరం/పరకాల, జనవరి 22 :** డయల్ యువర్ పరకాల డిపో మేనేజర్ కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చిందని పరకాల డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. ముఖ్యంగా పరకాల నుండి మల్లంపల్లి వయా, శాయంపేట, ప్రగతి సింగారం, కాట్రపల్లి మీదుగా బస్సు సౌకర్యం కల్పించవలసిందిగా కోరారని,పరకాల నుండి నేరుగా హైదరాబాదుకు బస్సులు నడిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారని, పైన కోరిన విధంగా పనులన్నీటిని పరిష్కరిస్తానని డిపో మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కృష్ణకుమారి, అసిస్టెంట్ ఇంజనీర్ రాజశ్రీ, సి ఆర్ సి తదితరులు పాల్గొన్నారు.

# 36వ జాతీయ రోడ్ భద్రత మహెూత్సవం-2025 పోస్టర్ విడుదల...

**తొలి అక్షరం/కరీంనగర్. జనవరి 22:** 36వ జాతీయ రోడ్ భద్రతా మాసోత్సవం -2025 పోస్టర్, బ్యానర్స్ ను కరీంనగర్ ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణల చేతుల మీదుగా స్పోర్ట్స్ స్కూల్‌లో రాష్ట్ర రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ విడుదల చేశారు. డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎమ్.వి.ఐ రవి కుమార్ మరియు ఆర్టీవో అధికారులు ఉన్నారు.




# వీల్‌చైర్‌పై రష్మిక

**• త్వరగా కోలుకోవాలని అభిమానుల పోస్టులు**

నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవలే ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండు వారాల క్రితం జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయింది. అప్పటి నుంచి రష్మిక ఇంట్లోనే ఉంటూ రెస్ట్ తీసుకుంటున్నారు. తాజాగా రష్మిక వీల్‌ఛైర్‌పై దర్శనమిచ్చారు. కాలికి కట్టుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన రష్మిక.. కారు దిగగానే వీల్‌ఛైర్‌లో కూర్చుని వెళ్లారు. ఆ సమయంలో ముఖం కనిపించకుండా మాస్క్ పెట్టుకుని, తలకు క్యాప్‌తో దర్శనమిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు రష్మిక త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# ఓటీటీ వల్లనే సినిమాలు ఫ్లాప్ అవుతున్నాయి : అక్షయ్‌కుమార్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ఓటీటీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. థియేటర్‌లో వచ్చే సినిమాలు ఓటీటీ (ఓవర్ ది టాప్)ల వలనే ఫ్లాప్ అవుతున్నాయని తెలిపాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'స్కై ఫోర్స్'. ఈ సినిమాతో వీర్ పహరియా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుండగా.. సందీప్ కెవ్లానీ, అభిషేక్ కపూర్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా ఈ సినిమా రూపొందగా.. ఇందులో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషించారు. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌లపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ఇండియన్ సినిమా ప్రస్తుతం ఎందుకు ఇంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది?.. ఎందుకు సక్సెస్ రేట్ ఎందుకు ఇంత తక్కువగా ఉందని మీడియా అక్షయ్‌ని ప్రశ్నించగా.. అక్షయ్ సమాధానమిస్తూ.. ఓటీటీల వలనే సినిమాలు థియేటర్‌లో ఆడకుండా ఫ్లాప్ అవుతున్నాయని వెల్లడించాడు. నేను ఈ మధ్య కొంతమందిని కలిసినప్పుడు వారితో సినిమాల గురించి మాట్లాడాను. అయితే వారు సినిమాలు థియేటర్‌లో కాకుండా ఓటీటీలో చూస్తున్నాం అని చెబుతున్నారు. ఒక సినిమా బాక్సాఫీస్ దగ్గర రన్ అవ్వకుండా ఫ్లాప్ అవ్వడానికి ఇదే ముఖ్య కారణం. కరోనా వేవ్ తర్వాత కూడా ఓటీటీలకు అలవాటైన ప్రేక్షకులు ఇప్పుడు థియేటర్‌కి రావడం క్రమంగా తగ్గించారు. ఈ మధ్య ఈ అలవాటు బాగా పెరిగింది అని తెలిపాడు. ప్రేక్షకులు కూడా ఈ మధ్య సెలక్టివ్‌గా సినిమాలు చూస్తున్నారు. వారికి సినిమా నచ్చితేనే థియేటర్‌కి వెళుతున్నారు. లేకుంటే అదే సినిమాను ఓటీటీలో వచ్చే వరకు వెయిట్ చేసి చూస్తున్నారు అంటూ అక్షయ్ చెప్పుకోచ్చాడు.

# రెండోరోజూ కొనసాగుతున్న ఐటీ సోదాలు

**- సుకుమార్ ఇంటితోపాటు కార్యాలయాల్లోనూ సోదాలు**



హైదరాబాద్‌లో రెండో రోజూ ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. తాజాగా పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఇంటితోపాటు ఆఫీసులో కూడా తనిఖీలు చేపట్టారు. పుష్ప 2 సినిమాకు సుకుమార్ తీసుకున్న రెమ్యునరేషన్, ఆదాయ వనరులు తదితర డాక్యుమెంట్లను పరిశీలించారు. పుష్ప 2కు సుకుమార్ తీసుకున్న రెమ్యునరేషన్.. ఇందుకు సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపులపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఐటీ అధికారులు ఇప్పటికే మంగళవారం ఉదయం నుంచే హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఐటీ అధికారులు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ , మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు ఆయా సినిమాలకు పెట్టిన పెట్టుబడులు, ఆదాయాలపై ఆరాతీసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే సినిమాలకు పెట్టుబడులు.. వచ్చిన ఆదాయం ఇతర విషయాలపై దిల్ రాజును ప్రశ్నించగా.. తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.



# ఆటోడ్రైవర్‌ను కలిసిన సైఫ్

ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై తన ఇంట్లో ఓ దుండగడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు. దాడి జరిగిన సమయంలో ఆస్పత్రికి తీసుకెళ్లి తనను కాపాడిన భజన్ సింగ్ రానాకు కృతజ్ఞతలు తెలియజేశాడు సైఫ్ అలీఖాన్. భజన్ సింగ్‌తో సైఫ్ అలీఖాన్ దిగిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. దాడి జరిగిన సమయంలో సైఫ్ అలీ ఖాన్ రక్తంతో తడిసిపోయాడని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆటో డ్రైవర్ భజన్ సింగ్ ఇప్పటికే మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే. సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నాయని.. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు వెల్లడించారు.

# పోక్సో కేసులో నటుడు పరారీ




పోక్సో కేసులో పరారీలో ఉన్న మలయాళ నటుడు కేఆర్ జయచంద్రన్‌పై కేరళ పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. నాలుగేళ్ల బాలికపై అత్యాచారం చేశారంటూ ఆయనపై ఆరోపణలున్నాయి. గతేడాది కోజికోడ్‌లోని కసాబా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయనపై కేసు నమోదైంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. లైంగిక దాడి, పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద ఆయనపై అభియోగాలను మోపారు. ఈ కేసులో అరెస్టు చేయకుండా జయచంద్రన్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అంతకు ముందు కోజికోడ్ సెషన్స్ కోర్టు సైతం బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ క్రమంలో జయచంద్రన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితురాలి బంధువులు కోజికోడ్ నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన పరారయ్యారు. ఈ క్రమంలోనే పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ఆయన గురించి సమాచారం తెలిస్తే కోజికోడ్‌లోని కసబా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# తమిళ యాక్టర్లు ఎప్పుడూ సిద్ధంగా ఉండరు

**• నేనిక్కడ పనిచేయకపోవచ్చు : గౌతమ్ వాసుదేవ్ మీనన్**



తెలుగు, తమిళం, మలయాళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని సెలబ్రిటీ గౌతమ్ వాసుదేవ్ మీనన్. యాక్టర్‌గా, స్క్రీన్ రైటర్‌గా, డైరెక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని సాగిస్తున్నాడు. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మలయాళ చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్స్. మమ్ముట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ మూవీ జనవరి 23న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు గౌతమ్ మీనన్. నిజం చెప్పాలంటే సినిమాలకు భారీ బడ్జెట్ అవసరం లేదు. మంచి కంటెంట్ అనేది పరిగణలోకి వస్తుంది. రూ.100 కోట్ల సినిమాలు తెరకెక్కించేందుకు బదులు రూ.10 కోట్ల బడ్జెట్‌తో పది సినిమాలు నిర్మించడంపై ఫోకస్ పెట్టాలన్నాడు. చాలా మంది తమిళ యాక్టర్లు స్క్రిప్ట్‌తో సంబంధం లేకుండా హై బడ్జెట్ సినిమాలపై పనిచేసేందుకు ఇష్టపడుతుంటారన్నాడు గౌతమ్ మీనన్. నాకొక అవకాశం ఇస్తే.. కథలతో మొదలు.. ప్రతీ విషయాన్ని మాలీవుడ్‌కు తీసుకొస్తా. ఆ కథల్లో సగానికిపైగా సినిమాలు తమిళంలో తెరకెక్కించబడవు. ఒక సినిమా మలయాళంలో సక్సెస్ అయితే దాన్ని కోలీవుడ్‌లో రీమేక్ చేస్తారు. కానీ తమిళ యాక్టర్లు మాత్రం అలాంటి ఒరిజినల్ స్క్రిప్ట్‌ను చేసేందుకు ఎప్పుడూ ఒకే చెప్పరు. ఈ ప్రకటన తర్వాత నేను తమిళ సినిమాల్లో పనిచేయలేకపోవచ్చంటూ కోలీవుడ్‌లో ఉన్న పరిస్థితుల గురించి చెప్పుకొచ్చాడు గౌతమ్ మీనన్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## ఛత్రపతి శంభాజీగా విక్కీ కౌశల్.. గూస్‌బంప్స్ తెప్పిస్తున్న 'ఛావా' ట్రైలర్

బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రెస్టిజీయస్ ప్రాజెక్ట్ ఛావా. నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుండగా.. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా వాలంటైన్స్ డే కానుకగా.. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర బృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఛత్రపతి శివాజీ మహరాజ్ మరణానంతరం మరాఠా సామ్రాజ్యానికి రాజుగా నియమితులవుతాడు శివాజీ కుమారుడు శంభాజీ మహరాజ్. అయితే శంభాజీని చంపి మరాఠాను దక్కించుకోవాలని చూస్తాడు మొగల్ చక్రవర్తి ఔరంగజేబు. ఈ క్రమంలోనే ఏం జరిగింది అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. చాలా రోజుల తర్వాత బాలీవుడ్ నుంచి హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి.

# వీరధీరసూరన్‌లో విక్రమ్ బిజీబిజీ

కోలీవుడ్ స్టార్ యాక్టర్ చియాన్ విక్రమ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ స్టార్ హీరో నటిస్తున్న చిత్రాల్లో ఒకటి వీరధీరసూరన్. ఛియాన్ 62 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ మూవీకి చిత్త (చిన్నా) ఫేం ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎక్జయిటింగ్ అప్‌డేట్ అందించబోతున్నారంటూ యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రియా ఓ సెల్ఫీ వీడియో షేర్ చేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీయే అయి ఉంటుందని అంతా చర్చించుకుంటుండగా.. దీనిపై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ రానుంది. క్యూట్ క్యూట్‌గా సాగుతున్న రియా సెల్ఫీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన వీరధీరసూరన్ టైటిల్ టీజర్ పక్కా యాక్షన్ ప్యాక్‌డ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తెలియజేస్తుంది. ఈ చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మూవీలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

